క్లుప్తంగా

ఆదివాసీ మహిళలకు చీరలు పంపిణీ

ఏన్కూరు: మండలంలోని కొత్తమేడెపల్లిలోని ఆదివాసీ మహిళలకు మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం జాగృతి ట్రస్ట్ చైర్మన్, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ఉమ్మడి జిల్లా కో ఆర్డినేటర్ కేసగాని రాజశేఖర్ గౌడ్ అధ్వర్యంలో చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 70 మంది ఆదివాసీలతో మొక్కలు నాటారు. కార్యక్రమంలో డాక్టర్ సుజన, కేసగాని కృష్ణ వేణి, కృష్ణవాసు తదితరులు పాల్గొన్నారు.

మహిళలపై దాడులకు వ్యతిరేకంగా పోరాడుదాం

సత్తుపల్లిటౌన్: దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మహిళలపై దాడులు నిరంతరం జరుగుతున్నాయని పీఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు గోకినేపల్లి లలిత ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక నీలం రామచంద్రయ్య భవనంలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ సభలో ఆమె మాట్లాడారు. కేంద్రం ప్రభుత్వం అనుసరిస్తున్న ఫాసిస్టు, మనువాద విధానాలకు వ్యతిరేకంగా మహిళలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అనంతరం పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. సమావేశంలో పౌరహక్కుల సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు డి.శిరీష, ఎ.కోటమ్మ, పరిమళ, వెంకటనర్సమ్మ, దేవి, కృష్ణవేణి, లక్ష్మి, అలివేలు, సుకన్య పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణే ధ్యేయం

వైరారూరల్: మండలంలోని గరికపాడు గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం నేనున్నా మహిళ మండలి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగంగా మొక్కలు నాటారు. అధ్యక్షురాలు మానస, కోశాధికారి మౌనిక, రత్నరాజు, రాంబాబు పాల్గొన్నారు.

రైతులకు రుణమాఫీ చేయాలి

ఏన్కూరు: రైతుల రుణాలను మాఫీ చేయాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు నున్నా నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఏప్రిల్ 5న చల్లో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ.. మండల కేంద్రంలో బుధవారం ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజలంతా ఐక్యమై ఢిల్లీలో జరిగే ధర్నాను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో లక్ష్మ, వీరభద్రం, లెనిన్, రాములు, విజయ పాల్గొన్నారు.

రైతు రాజ్యం కాంగ్రెస్‌తోనే సాధ్యం



కరపత్రాలు అందజేస్తున్న టీపీసీసీ ఉపాధ్యక్షుడు సంభాని తదితరులు

వేంసూరు: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు రూ.2 లక్షలు ఏకకాలంలో రుణమాఫీ చేస్తామని టీపీసీసీ ఉపాధ్యక్షుడు సంభాని చంద్రశేఖర్ అన్నారు. బుధవారం మండలంలోని పల్లెవాడ, రాజుగూడెం, చౌడవరం, యర్రగుంటపాడు గ్రామాల్లో హాథ్ సే హాథ్ జోడో యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీతోనే రైతు రాజ్యం వస్తుందని అన్నారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యులు బైరెడ్డి మనోహర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పుచ్చకాయల సోమిరెడ్డి, మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, పుల్లారావు, సర్పంచ్ ప్రేమలత బుచ్చాలు, మధు, వేణు, అశోక్, శ్రీను పాల్గొన్నారు.

వేణుగోపాలస్వామి కల్యాణం

తల్లాడ: తల్లాడలో రుక్మిణీ సమేత సంతాన వేణుగోపాల స్వామి కల్యాణం మంగళవారం రాత్రి అత్యంత వైభవంగా జరిగింది. అర్ధరాత్రి 12 గంటలకు కల్యాణ తంతు ముగిసింది. కృష్ణ మందిరం కమిటీ ఆధ్వర్యంలో ప్రధాన అర్చకుడు కంచెల సతీష్ శర్మ కల్యాణ తంతును నిర్వహించారు. కల్యాణానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



లబ్ధిదారులకు చెక్కు అందిస్తున్న వెంకటేశ్వర్లు

చింతకాని: మండలంలోని బొప్పారం, రామకృష్ణాపురం, బస్వాపురం గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు బుధవారం సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనారోగ్యంతో బాధపడుతున్న తిరపమ్మ, జాన్‌సైదులు, నల్లగట్ల కొండలరావు, పిన్నెల్లి తనూజ, కుక్కల నాగరాజులకు వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరైన ఈ చెక్కులను అందించారు. బొప్పారం గ్రామసర్పంచ్ గౌసాబీ, నాయకులు గోవిందరావు, గోపి, భాస్కర్ పాల్గొన్నారు.

మహిళలు.. మహారాణులు

ఘనంగా మహిళా దినోత్సవం

మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ పురుషులతో సమానంగా విజయం సాధిస్తున్నారని పలువురు వక్తలు కొనియాడారు. బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని సత్తుపల్లి, మధిర, వైరా నియోజకవర్గాల్లో ఘనంగా నిర్వహించారు. విద్యా, ఉద్యోగ, పారిశ్రామిక రంగాలతోపాటు రాజకీయ రంగాల్లో రాణిస్తున్న పలువురు మహిళలకు శాలువాలు కప్పి సత్కరించారు. ఆయా ప్రాంతాల్లో ర్యాలీలు నిర్వహించారు. పలుచోట్ల కేక్ కట్‌చేసి ఒకరికొకరు తినిపించుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం ఆటల పోటీలు నిర్వహించారు.

– సాక్షి నెట్‌వర్క్



సత్తుపల్లిలో మహిళా ఉద్యోగులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య



మధిర ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క సతీమణి నందినిని సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు



ఏన్కూరు: బీఆర్ఎస్ ఆధ్వర్యంలో..



ముదిగొండ: ప్రధానోపాధ్యాయురాలు సునీతను సన్మానిస్తున్న విద్యార్థినులు



బోనకల్: రైల్వేస్టేషన్‌లో కేక్ కట్ చేస్తున్న మహిళా అధికారులు



సత్తుపల్లిరూరల్: సింగరేణిలో మహిళా కాంట్రాక్ట్ కార్మికులను సన్మానిస్తున్న పీఓ వెంకటాచారి



పెనుబల్లి : మహిళలను సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



చింతకాని: నాగులవంచలో..



ఎర్రుపాలెం: ఎంపీపీ శిరీషను సత్కరిస్తున్న న్యాయవాదులు



తల్లాడ: మహిళలను సన్మానిస్తున్న ఎంపీపీ శ్రీనివాసరావు, ఎంపీడీఓ రవీంద్రరెడ్డి తదితరులు



కొణిజర్లలో..



సత్తుపల్లిటౌన్: కోర్టులో క్రీడల్లో పాల్గొన్న మహిళా న్యాయమూర్తులు



కల్లూరులోని లిటిల్ ఫ్లవర్ స్కూల్‌లో..



కారేపల్లి కస్తూర్బాలో..

సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం



అధికారులను ప్రశ్నిస్తున్న సర్పంచ్ పుల్లారెడ్డి

ఎర్రుపాలెం: మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ దేవరకొండ శిరీష అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది. అధికారులు ప్రగతి నివేదికలు చదివి వినిపించారు. పంచాయతీలకు నిధులు ఇవ్వకపోతే నిర్వహణ ఎలా చేయాలని బనిగండ్లపాడు సర్పంచ్ జంగా పుల్లారెడ్డితో పాటు పలువురు సర్పంచ్‌లు ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తపాలెం తీపి చెరువులో అక్రమంగా మట్టి తోలకాలు జరుగుతున్నా ఎందుకు పట్టించుకోలేదని ఎంపీటీసీ కిషోర్, సొసైటీ చైర్మన్ శ్రీనివాసరావులు ఇరిగేషన్ డీఈ సాంబశివరావును ప్రశ్నించారు. అంతేకాకుండా ఎన్నెస్పీ జలాలు రాకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయన్నారు. పంచాయతీల్లో ఎన్నాళ్లకు ఒకసారి ఇంటి పన్నులు పెంచుతారని వైస్ ఎంపీపీ రామకోటేశ్వరరావు ఎంపీకో శ్రీలక్ష్మిని ప్రశ్నించారు. సమావేశానికి గైర్హాజరైన పలు శాఖల అధికారులపై కలెక్టర్‌కు నివేదిస్తామని ఎంపీడీఓ శ్రీనివాసరావు తెలిపారు. అనంతరం ఎంపీపీ శిరీషను శాలువాలతో పలువురు మహిళా సర్పంచ్‌లు, ఎంపీటీసీలు సన్మానించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ తిరుమలాచారి, ఐసీడీఎస్ సీడీపీఓ కృష్ణశ్రీ, సూపరింటెండెంట్ అయిలూరి వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి



ధర్నా చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులు

చింతకాని: గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు అమర్లపూడి అప్పారావు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట గ్రామ పంచాయతీ కార్మికులు బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత నాలుగు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. పలుమార్లు అధికారులకు విన్నవించినా ఫలితం లేదన్నారు. ఇకనైనా అధికారులు స్పందించాలని లేకపోతే పెద్దఎత్తున ఆందోళనలు చేస్తామన్నారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఎంపీడీఓ శ్రీనివాసరావుకు అందించారు. కార్యక్రమంలో నాయకులుఉ వెంకటేశ్వరరావు, రాజ్‌కుమార్, గోపి, ఫణిరాజు, కమలమ్మ, జయరాజు, పద్మ, శంకర్, రాందాసు, రామారావు, భద్రం, రాంప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

ఏన్కూరు: తెలంగాణ బచావో కార్యక్రమంలో భాగంగా ఈ నెల 10న హైదరాబాద్‌లో జరిగే సదస్సును జయప్రదం చేయాలని తెలంగాణ జనసమితి జిల్లా ప్రధాన కార్యదర్శి వర్ధబోయిన బాబు కోరారు. మండల కేంద్రంలో తెలంగాణ విగ్రహం వద్ద వాల్‌పోస్టర్లను బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు నర్సింహారావు, ప్రసాద్, వెంకటప్పయ్య, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

అనుమతులు తప్పనిసరి

కారేపల్లి: మండలంలోని చర్లపల్లి ప్రాథమిక పాఠశాల ఆవరణలో.. చర్లపల్లి గ్రామస్తులు గుడి నిర్మాణ పనులను చేపడుతుండగా సమాచారం అందుకున్న ఎంఈఓ జయరాజు సంఘటనా స్థలానికి చేరుకొని బుధవారం గుడి పనులను అడ్డుకున్నారు. గత 5సంవత్సరాల క్రితం చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉండటంతో పాఠశాలను మూసివేశారు. ఇచట గుడి నిర్మాణం చేపట్టాలంటే జిల్లా కలెక్టర్ నుంచి అనుమతులు కావాలని, అప్పటి వరకు ఎలాంటి నిర్మాణాలు చేపట్టొద్దని గ్రామస్తులకు తెలియజేశారు.

సీసీ కెమెరాల ఏర్పాటు

ముదిగొండ: మండలంలోని న్యూలక్ష్మీపురం కేజీబీవీలో అకడమిక్ బ్లాక్‌లో సర్పంచ్ వాకదాని కన్నయ్య తన సొంత ఖర్చులతో రూ.22 వేలు వెచ్చించి నాలుగు సీసీ కెమెరాలను బుధవారం ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా సర్పంచ్ కన్నయ్యకు కేజీబీవీ ప్రత్యేకాధికారిణి ఇందిర, సిబ్బంది కృతజ్ఞతలు తెలియజేశారు.

ఘనంగా పెద్దప్రభ ఊరేగింపు



చండీహోమంలో పాల్గొన్న భక్తులు

ముదిగొండ: మండలంలోని కమలాపురంలో వేంచేసి ఉన్న శ్రీఅంకమ్మ, ముద్దిరావమ్మ, శ్రీమహాలక్ష్మి, నాగేంద్రస్వామి, పెద్దమ్మతల్లి అమ్మవార్ల పునఃప్రతిష్ఠ మహోత్సవం సందర్భంగా ఆయలంలో బుధవారం విశేషపూజలు నిర్వహించారు. అర్చకులు బొర్రా వాసుదేవాచార్యుల ఆధ్వర్యంలో శిష్యబృందంచే విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, మూలమంత్ర, శతాష్టక హోమాలు, చండీహోమం, విశేషార్చన, తీర్థప్రసాద వితరణ, సాయంకాల పూజలు నిర్వహించారు. అయ్యగారిపల్లి, కమలాపురం పుర వీధుల్లో మేళతాలాలతో పెద్దప్రభ ఊరేగింపు జరిగింది. ఈ సందర్భంగా పెద్ద ప్రభకు భక్తులు జలబిందెలతో నీళ్లు పోసి మొక్కులు చెల్లించుకున్నారు.

మోదీది అరాచక పాలన



మాట్లాడుతున్న తమ్మినేని వీరభద్రం

బోనకల్: బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దేశంలో అవినీతి, అరాచక పాలన కొనసాగుతోందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. మండలంలోని ముష్టికుంట్ల గ్రామంలో బుధవారం సీనియర్ కమ్యూనిస్టు నాయకుడు పిల్లలమర్రి వెంకటేశ్వరరావు సంస్మరణ సభ జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు పోతినేని సుదర్శన్‌రావు, పొన్నం వెంకటేశ్వరరావు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తమ్మినేని పరామర్శ..

చింతకాని: మండలంలోని నాగులవంచ గ్రామానికి చెందిన సీపీఎం నాయకుడు అనగాని దుర్గారావు కుటుంబాన్ని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం బుధవారం పరామర్శించారు. దుర్గారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు బండి రమేష్,మండల నాయకులు వత్సవాయి జానికిరాములు,తోటకూర వెంకటనర్సయ్య,ఆలస్యం రవి తదితరులు పాల్గొన్నారు.

విధులు బహిష్కరణ

వైరా: వైరా మున్సిపాలిటీలో కొంత మంది కౌన్సిలర్ల పెత్తనం మున్సిపాలిటీ సిబ్బంది విధులకు ఇబ్బందిగా మారింది. వివరాల ప్రకారం.. వైరా మున్సిపాలిటీ పరిధిలో ఓ వ్యక్తి ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో మున్సిపాలిటీ అనుమతి లేకుండా నిర్మాణం చేపడుతుండటంతో కమిషనర్ అనిత మున్సిపాలిటీ బిల్ కలెక్టర్‌ను పరిశీలించాలని ఆదేశించారు. ఈ క్రమంలో కొంతమంది కౌన్సిలర్లు మున్సిపాలిటీ బిల్ కలెక్టర్‌తో పాటు వెళ్లిన సిబ్బందిపై దుర్భాషలాడారు. దీంతో పారిశుధ్య కార్మికులు కౌన్సిలర్ తీరుకు నిరసిస్తూ విధులు బహిష్కరించారు. విషయం తెలుసుకున్న మున్సిపల్ కమిషనర్ సిబ్బందికి నచ్చచెప్పి మరళ ఇటువంటి సంఘటనలు జరగనివ్వమని హామీ ఇవ్వడంతో వారు విధులకు హాజరైయ్యారు.

నిరాహారదీక్ష విరమణ

బోనకల్: చివరి భూములకు సాగర్‌నీరు అందించాలని కోరుతూ ఎన్నెస్పీ కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న నిరాహారదీక్ష బుధవారం రెండో రోజుకు చేరింది. స్పందించిన ఇరిగేషన్ అధికారులు రైతులకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. వారబందీ ప్రకారం నీటి విడుదల నిలిపివేయాల్సి ఉన్నప్పటికీ మరో 5 రోజులపాటు నీటి విడుదల చేస్తామని ఇరిగేషన్ ఈఈ వెంకటేశ్వర్లు, డీఈ నాగబ్రహ్మం, ఆళ్లపాడు, గోవిందాపురం(ఏ) సర్పంచ్‌లు తిరుపతిరావు, శ్రీనివాసరావులకు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేశారు. దీక్షకు సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు పోతినేని సుదర్శన్, మండల కార్యదర్శి నాగేశ్వరరావు, గాలి దుర్గారావు సంఘీభావం తెలిపి దీక్షలో పాల్గొన్నారు.

రైతులను ప్రోత్సహించేందుకే క్రీడా పోటీలు

- గ్రామీణ క్రీడలకు జీవం పోస్తున్న కందుకూరు
- కార్పొరేట్ స్థాయికి చేరిన కబడ్డీ, బండలాగుడు ఎద్దుల పోటీలు
- పోటీలను ప్రారంభించిన మంత్రి పువ్వాడ, ఎమ్మెల్యే సండ్ర, జెడ్పీ చైర్మన్ కమల్‌రాజు



ఎద్దుల పోటీలను ప్రారంభిస్తున్న మంత్రి పువ్వాడ, ఎమ్మెల్యే సండ్ర, చైర్మన్లు

వేంసూరు: రైతులను ప్రోత్సహించేందుకే గ్రామాల్లో బండలాగుడు ఎద్దుల పోటీలు జరుగుతున్నాయని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. మండలంలోని కందుకూరులో ఎద్దులు, కబ్బడ్డీ పోటీలను ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు, డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషనం లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పువ్వాడ మాట్లాడుతూ.. గ్రామీణ క్రీడలకు కందుకూరు గ్రామం ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుందన్నారు. కనుమరుగౌతున్న క్రీడలకు సీఎం కేసీఆర్ పెద్దపీట వేసి క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. గ్రామీణ స్థాయి నుంచి కార్పొరేట్ స్థాయికి కబడ్డీ పోటీలు చేరాయన్నారు. తెలుగు రాష్ట్రలకు వన్నె తెచ్చిన ఒంగోలు జాతి పశు సంపద కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. క్రీడలతోనే మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యానికి ముడిపడి ఉందని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే సండ్ర, జెడ్పీ చైర్మన్ కమల్‌రాజు మాట్లాడుతూ.. ఒంగోలు జాతి మనుగడను పోషిస్తున్న వారిని ప్రతి ఒక్కరు గౌరవించాలని మనం ఇచ్చే ప్రైజ్ మనీ వారికి ఏ మాత్రం సరిపోనప్పటికీ వాటి మీద ఉన్న మమకారంతో పోటీలు కొనసాగిస్తున్నారని తెలిపారు. శ్రీకృష్ణదేవరాయుల కాలం నుంచి వస్తున్న ఈ పోటీలకు రైతాంగంలో నేటికి ఆదారణ తగ్గలేదన్నారు. ఎద్దుల బండలాగుడు, కబడ్డీ పోటీలు రానున్న రోజుల్లో మరింత ఘనంగా నిర్వహిస్తామన్నారు. అంతకు ముందు మండలంలోని దుద్దెపూడి గ్రామంలో రూ.35 లక్షల వ్యయంతో 500 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గొడామును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కూరకుల నాగభూషణం, డీసీఎంఎస్ చైర్మన్ శేషగిరిరావు, జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ ఉమా మహేశ్వరరావు, ఎంపీపీ వెంకటేశ్వరరావు, ఎద్దుల పోటీ నిర్వహకులు వెంకటరెడ్డి, జగదీష్‌రెడ్డి, కబడ్డీ పోటీ నిర్వహకులు ప్రభకర్‌రెడ్డి, ఉపేంద్ర రెడ్డి, సత్తుపల్లి, వేంసూరు మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

‘ఆరోగ్య మహిళ’ ఓ చక్కటి కార్యక్రమం



వైరా: మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాములునాయక్

వైరా: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన ఆరోగ్య మహిళా పథకం ఓ చక్కటి బృహత్తర పథకం అని వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ అన్నారు. వైరాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ఆయన ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని వైద్య ఆరోగ్య శాఖ అడిషనల్ డైరెక్టర్ రవీంద్రనాయక్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణలో సీఎం కేసీఆర్ మహిళలకు అన్నిరంగాల్లో ప్రాధాన్యత కల్పిస్తున్నారని అన్నారు. ఈ పథకాలన్నింటినీ మహిళలు సద్వినియోగం చేసుకుని రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్లపాటి సీతారాములు, ఎంపీపీ పావని, జెడ్పీటీసీ సభ్యురాలు కనకదుర్గ, తహసీల్దార్ అరుణ, మున్సిపల్ కమిషనర్ అనిత, ఏఎంసీ చైర్మన్ రత్నం, డాక్టర్ ఉదయ లక్ష్మి, డాక్టర్ బాలకృష్ణ, వైస్ ఎంపీపీ లక్ష్మీ నరసమ్మ, బీఆర్ఎస్ నాయకులు, పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

మండలంలో ఎమ్మెల్యే పర్యటన..

వైరారూరల్: మండలంలోని వల్లాపురంలో ఎమ్మెల్యే రాములు నాయక్ పర్యటించారు. గ్రామంలో జ్వర పీడితులు అధికంగా ఉండడం వలన వారి గురించి ఆరా తీశారు. అనంతరం వైద్యశిబిరాన్ని సందర్శించి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బీడీకే రత్నం, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు షేక్.లాల్ మహ్మద్, ఎంపీపీ పావని, సర్పంచ్ శారమ్మ, మోహన్‌రావు, మురళి, రాణాప్రతాప్ పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



కల్వర్టును ప్రారంభిస్తున్న జెడ్పీ చైర్మన్ కమలరాజ్

చింతకాని: రైతు సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా ప్రభుత్వం అనేక రైతు సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందని జెడ్పీ చైర్మన్ లింగాల కమలరాజ్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని వందనం గ్రామంలోని ఊరచెరువు వద్ద రూ.10 లక్షల వ్యయంతో నిర్మించిన కల్వర్టును ఆయన ప్రారంభించి మాట్లాడారు. దేశానికే ఆదర్శంగా రైతుబంధు, రైతుబీమా, వ్యవసాయానికి ఉచిత విద్యుత్, రుణమాఫీ వంటి పథకాలు నిలుస్తున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా ఈ కల్వర్టు నిర్మాణానికి కృషి చేసిన కమల్‌రాజ్‌ను గ్రామ రైతులు శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు పర్చగాని తిరుపతి కిషోర్, ఎంపీపీ పూర్ణయ్య, వైస్ ఎంపీపీ హనుమంతురావు, రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు మంకెన రమేష్, ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఎంపీఓ రవీంద్రప్రసాద్, పీఆర్ ఇన్‌చార్జ్ ఏఈ రాంబాబు, నాయకులు పెంట్యాల పుల్లయ్య, బొడ్డు వెంకట్రామయ్య, ఆవుల నాగేశ్వరరావు, వేముల నర్సయ్య, నాగిలిగొండ సర్పంచ్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మహాసభను విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న శ్రీనివాసరావు

సత్తుపల్లిరూరల్: బీసీ గర్జన మహాసభను విజయవంతం చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నారాయణవరపు శ్రీనివాసరావు అన్నారు. సత్తుపల్లిలోని బీసీ సంఘం కార్యాలయంలో బుధవారం అన్ని బీసీ కులాల అధ్యక్షులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 10న సత్తుపల్లిలో జరిగే బీసీ గర్జన మహాసభను జయప్రదం చేయాలని, ఈ సభకు ఆ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య ముఖ్యఅతిథిగా హాజరౌతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సుజలరాణి, శాలవాన సంఘం అధ్యక్షుడు హనుమంతు, గౌడ సంఘం అధ్యక్షుడు రామకృష్ణ, వంశరాజా సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, తిన్నవెల్లి రంగారావు, మధు, బాణాల సత్యానారాయణ, రాయల కోటేశ్వరరావు, పాపారావు, పామర్తి నాగేశ్వరరావు, మల్లెలి శ్రీనివాసరావు, చిల్లపల్లి మాధవరావు, రామకృష్ణ, వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

పట్టభద్రులకు పీఎల్ఐ బీమా

సత్తుపల్లిటౌన్: ప్రభుత్వ ఉద్యోగులు, కొన్ని వర్గాల ప్రజలకు మాత్రమే అందుబాటులో ఉండే తపాలా జీవితబీమా పథకం(పీఎల్ఐ) ఇక నుంచి డిగ్రీ, డిప్లొమా చదివిన పట్టభద్రులకు కూడా వర్తిస్తుందని సత్తుపల్లి డివిజన్ పోస్టల్ ఇన్స్‌పెక్టర్ కె.ప్రవీణ్‌కుమార్ తెలిపారు. స్థానిక తపాలాశాఖ కార్యాలయంలో బుధవారం విలేకరులతో మాట్లాడారు. ఈ బీమా పథకం మిగిలిన కార్పొరేట్ సంస్థలతో పోల్చితే తక్కువ ప్రీమియంతో ఎక్కువ బోనస్ పొందవచ్చన్నారు. ఈ అవకాశాన్ని 19 నుంచి 55 సంవత్సరాలలోపు గ్రాడ్యుయేట్స్ అందరు వినియోగించుకోవాలని కోరారు.

గిరిజనుల పాదయాత్ర

కొణిజర్ల: భద్రాచలం ఐటీడీఏ నుంచి మంజూరైన జంపాలనగర్, మొకాలకుంట (మంగాపురం) వరకు బీటీ రోడ్డు నిర్మాణం కోరుతూ గిరిజనులు గురువారం జంపాలనగర్ నుంచి మొకాలకుంట వరకు పాదయాత్ర నిర్వహించనున్నట్లు గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం తెలిపారు. జంపాలనగర్‌కు రోడ్డు మంజూరై నాలుగేళ్లు దాటినా అధికారులు ఇంత వరకు రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయలేదన్నారు. రోడ్డు నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని కోరారు. ఈ పాదయాత్ర గిరిజన సంఘం నాయకులు తేజావత్ కృష్ణకాంత్, ధరావత్ మాన్‌సింగ్‌ల నేతృత్వంలో వందలాది మంది గిరిజనులతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

బస్సు యాత్రను జయప్రదం చేయండి



మాట్లాడుతున్న నున్నా నాగేశ్వరరావు

వైరా: కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను వివరించేందుకు వైరాలో ఈ నెల 22న నిర్వహించే ప్రజా చైతన్య బస్సు యాత్రను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. బుధవారం వైరాలో సీపీఎం వైరా నియోజకవర్గ స్థాయి సమావేశం సుంకర సుధాకర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించడమే లక్ష్యంగా రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలలో ప్రజా చైతన్య బస్సు యాత్రలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మార్చి 29న హైదరాబాద్ ముగింపు సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు, నాయకులు నాగేశ్వరరావు, నాగేశ్వరరావు, కుటంబరావు, నరేంద్ర, చలపతిరావు, రవీందర్, రామారావు, సుధాకర్ పాల్గొన్నారు.